# కుల అహంకారంతోనే దాడులు

◆ఖర్గేకు ఫోన్‌పై విచారణ చేయాల్సిందే
◆దమ్ముంటే నాపై కవిత పోటీ చేయాలి
◆నిజామాబాద్ ఎంపీ అర్వింద్



**నిజామాబాద్ ప్రతినిధి – ప్రభాతవార్త**

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితలు కులహంకారంతోనే దాడులు చేయిస్తున్నారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. నిజామాబాద్ లో శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. హైదరాబాద్ లోనీ తన ఇంటిపై టీఆర్ఎస్ గుండాల దాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. గులాబీ గుండాలతో తన తల్లిని భయపెట్టించారని ఆరోపించారు. తాము ఎన్నడైనా కేసీఆర్, ప్రగతి భవన్ లపై ఎప్పుడైనా దాడి చేశామనని ప్రశ్నించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేతో ఎమ్మెల్సీ కవిత ఫోన్ కాల్ నిజమో కాదో విచారణ చేయాలని, అప్పుడే వాస్తవాలు బయటకు వస్తాయని డిమాండ్ చేశారు. దమ్ముంటే వచ్చే ఎన్నికల్లో తనపై పోటీ చేయాలని సవాల్ విసిరారు. దాడులకు భయపడే ప్రసక్తేలేదని, చట్ట ప్రకారం ముందుకు వెళతామని పేర్కొన్నారు. గత లోకసభ ఎన్నికల్లో పోటీ చేసిన 176మంది పసుపు రైతుల్లో 71మంది ఇప్పటికే బీజేపీలో చేరారని స్పష్టం చేశారు. తప్పుగా తానేమి మాట్లాడలేదని, కేసీఆర్ నేర్పిన భాషలోనే మాట్లాడనన్నారు. కాంగ్రెస్ లో చేరుతానని కవిత ఫోన్ చేసిన విషయాన్ని ఓ కాంగ్రెస్ జాతీయ నాయకుడే చెప్పాడని వివరించారు. అందరి ఫోన్లు ట్యాపింగ్ చేయడం ఆపేసి, బిడ్డ కవిత ఫోన్ ట్యాపింగ్ చేయించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పై మండిపడ్డారు. అప్పుడే అసలు నిజాలు బయటకు వస్తాయన్నారు. ఎంపీ వెంట బిజెపి రాష్ట్ర నాయకులు ధన్ పాల్ సూర్య నారాయణ, దిశ కమిటీ సభ్యులు కూరేళ్ల శ్రీధర్, నాయకులు ధాత్రిక రమేష్, కార్యకర్తలు ఉన్నారు.

## ‘ దమ్ముంటే రాజీనామా చేసి..
# ఎమ్మెల్సీ కవితపై పోటీ చేసి గెలవాలి’



**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**

ఎంపీ అరవింద్‌కు నిజంగా దమ్ముంటే రాజీనామా చేసి ఎమ్మెల్సీ కవితపై పోటీ చేసి గెలవాలని నిజామాబాద్ జిల్లా జాగృతి నాయకులుడిమాండ్ చేశారు.. ఇన్నాళ్లు ఎమ్మెల్సీ కవిత సహనాన్ని పరీక్షించారని ఇక ప్రజలు ఊరుకోరని స్పష్టం చేశారు. ఇకనైనా అరవింద్ తీరు మార్చుకోకుంటే అన్ని గ్రామాల్లో అడుగడుగునా అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు.. ఎంపీ అరవింద్ వ్యాఖ్యలను నిరసిస్తూ నగరంలోని ధర్నా చౌక్‌లో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.. ఈ సందర్భంగా జాగృతి నాయకులు టిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితపై అరవింద్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని తన పద్ధతి మార్చుకోకుంటే ఖబర్దార్ అని హెచ్చరించారు.. పసుపు రైతులను మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న అరవింద్ కు ఎమ్మెల్సీ కవిత పై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.. జిల్లాలో ఎక్కడ పర్యటించిన అరవింధ్‌ను అడ్డుకొని తీరుతామని చెప్పారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసు అంశాన్ని పక్కదోవ పట్టించేందుకు మతిలేని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకోకుంటే తీవ్ర పరి ణామాలు తప్పవని హెచ్చరించారు కార్యక్రమంలో జాగృతి జిల్లా కన్వీనర్ అవంతిరావు, నరాలసుధాకర్, టిఆర్ఎస్ నేతలు ప్రభాకర్, అలీం తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ రేట్లు పెంచాలి : ఏఐటీయూసీ



**బాన్సువాడ, నవంబర్18, ప్రభాతవార్త**

సిమెంటు ఫర్టిలైజర్ సలాక అమాలీలలు రేట్లు పెంచాలని శుక్రవారం ఏఐటియుసి నాయకులు కోరారు. బాన్స్వాడ తహసీల్దార్ ఆఫీస్ వద్ద సిమెంట్, పర్టీలైజర్, సలాక్ హమాలీ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐ టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ పట్టణంలో పనిచేస్తున్న హమాలీలకు జీవో ప్రకారం హమాలీ రేట్లు షాప్ యాజమాన్యం పెంచాలి అని అయన తెలిపారు .హమాలీలకు ఇతర బెనిఫిట్స్ కల్పించాలని అని ఆయన తెలి పారు హమాలీ కార్మికులు రెక్కలు ముక్కలు చేసు కొని పని చేస్తారని వీరి పరిస్థితి ఆగమ్య గొచ్చారంగా ఉంటుంది అని పేర్కొన్నారు హమాలీ రేట్లు పెరిగే వరకు ఏఐటీయూసీ కృషి చేస్తుంది అని అన్నారు కార్మికులు ఐక్యంగా ఉండలని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ డివిజన్ కన్వీనర్ డి. శంకర్, ఎం. రాజు, శివాజీ, సి హెచ్. రాములు, మొగులయ్య, రామగౌడ్, ఆర్. హన్మాండ్లు, డి. హన్మాండ్లు, తదితరులు పాల్గొన్నారు ధరల రేట్లు తీర్మాణాలు చేయడం జరిగింది.

# గోల్ “మాల్”

★సీఎంఆర్ ధాన్యం పక్కదారి
★కామారెడ్డిలో కేటాయింపులు
★నిజామాబాద్‌లో మిల్లింగ్
★బోగస్, బినామీ రైస్ మి(బి)ల్లులతో బురిడీ
★పేరుకే వే బిల్లులు
★ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్
★వర్ని, బోధన్ వ్యాపారులే సూత్రధారులు
★నిద్రమత్తులో అధికారులు

**నిజామాబాద్ ప్రతినిధి – ప్రభాతవార్త**

ప్రజా ప్రతినిధుల స్వార్థ వ్యాపారాలు.. అధికారుల అవినీతి లీలలు... పాలకుల పాపపు పనులు... అక్రమార్కుల అక్రమ సంపాదన దారులు... యంత్రాంగ నిలువెత్తు నిర్లక్ష్యం కలగలసి సీఎంఆర్ ధాన్యం పక్కదారి పడుతోంది. ప్రజా పంపిణీ వ్యవస్థకు నష్టం చేకూరుస్తోంది.

**దిగుబడులు సొమ్ము చేసుకుంటూ...**

జిల్లాలో సుమారు 6లక్షల ఎకరాల్లో వరి ధాన్యం సాగు ఉంటుంది. 2021-22 వర్షాకాలం పంట సీజన్ లో 458 కొనుగోలు కేంద్రాల ద్వారా 89,415 రైతుల నుంచి 6,86,155 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసి, రైతుల ఖాతాల్లో రూ.1340.05కోట్లు వేశారు. యాసంగి పంట కాలంలో 460కొనుగోలు కేంద్రాల ద్వారా 81,239మంది రైతుల నుంచి 6,35,905మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.1, 238.59కోట్లు జమ చేయడం జరిగింది. ఇలా సేకరించిన ధాన్యం జిల్లాలోని రైస్ మిల్లులకు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కింద రైస్ మిల్లులకు కొనుగోలు కేంద్రాల నుంచి తరలిస్తారు. తరలించిన ధాన్యాన్ని మిల్లర్లు లేవి కింద బియ్యంగా మార్చి ప్రభుత్వానికి అందించాలి. ప్రభుత్వం కిలో ప్రాతిపదికన ధాన్యం మిల్లింగ్ చేసిన మిల్లర్లకు కమీషన్ చెల్లిస్తుంది. ఈ కమీషన్ కోసమే మిల్లర్లు అక్రమాలు చేస్తున్నారు. దోచుకునే ఎత్తుగడలు వేస్తున్నారు.

**ప్రభుత్వానికి బురిడీ:**

లేవి బియ్యం పక్కదారి, ప్రభుత్వమిచ్చే కమీషన్లు, ధాన్యం నిల్వలపై బ్యాంకు లోన్ల కోసం బియ్యం స్మగ్లర్లు, రైస్ మిల్లర్లు, ప్రజా ప్రతినిధులు కలిసి అక్రమార్కుల అవతారం ఎత్తుతున్నారు. మూతపడ్డ, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రైస్ మిల్లులకు లేవి కేటాయింపులు చేస్తున్నారు. అలాగే అసలేలేని రైస్ మిల్లులను పేపర్ పై సృష్టించి లేవి కేటాయింపులు చేయడం విశేషం. ఇలా కేటాయించుకున్న ధాన్యాన్ని వారికి సంబంధించిన మిల్లుల్లో మిల్లింగ్ చేయడం పరిపాటిగా మారింది. మిల్లింగ్ తర్వాత బియ్యంగా మారిన ధాన్యాన్ని పక్క రాష్ట్రాల్లో, బహిరంగ మార్కెట్లో అమ్ముతున్నారు. లేవి కింద ఇవ్వాల్సిన బియ్యాన్ని సకాలంలో సివిల్ సప్లయ్ శాఖకు అందించడం లేదు. ఇదే సమయంలో లేవి ధాన్యం, బియ్యం నిల్వలు చూపి బ్యాంకులకు టోకరా వేస్తున్నారు. నాసిరకం బియ్యాన్ని తక్కువ ధరలో కర్నూల్ నుంచి తెప్పించి లేవి కింద ఇవ్వడం విశేషం. అంతేకాకుండా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా అందించిన సబ్సిడీ బియ్యాన్ని, నల్ల బజారులో ఏజెంట్ల ద్వారా సేకరిస్తున్నారు. అనంతరం ఆ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి, మళ్ళీ ప్రభుత్వానికే లేవి బియ్యం కింద అందివ్వడం అక్రమాల పరాకాష్టకు నిలువెత్తు నిదర్శనం. పలుమార్లు రీసైక్లింగ్ తో నాసిరకం బియ్యం కాస్తా సన్న బియ్యంగా మారడం, అవి చూసి లబ్దిదారులు ఆనంద పడడం గమ్మత్తే మరి.

**బోధన్, బాన్సువాడ కేంద్రాలుగా..**

జిల్లాలోని బోధన్, బాన్సువాడ ప్రాంతాలు సీఎంఆర్ ధాన్యం పక్కదారి కేంద్రాలుగా మారాయి. పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకలకు సరిహద్దు ప్రాంతాలుగా ఉండటమే దీనికి కారణం. స్థానిక ముఖ్య ప్రజా ప్రతినిధుల మద్దతుతో అక్రమాల పర్వం మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్థిల్లుతుంది. దండించాల్సిన ప్రజా ప్రతినిధులే రూ.కోట్ల కోసం అడ్డదారుల్లో నడవడం, అక్రమార్కులకు కొమ్ము ఖాయడం, అధికారులను వేధించడం, లొంగదీసుకోవడం, లంచాలు ఇవ్వడం రివాజుగా మారింది. తాజాగా బోధన్ కేంద్రంగా రూ.60కోట్ల విలువైన సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టిందనే ఆరోపణలే దీనికి సాక్ష్యం. కామారెడ్డి జిల్లాలోని పిట్లం మండలం గౌరారం కొనుగోలు కేంద్రంలోని ధాన్యం, అదే మండలంలోని రాంపూర్ లోని బాలాజీ బిన్నీ రైస్ మిల్లుకు వెళ్లకుండా, వర్ని వైపు వస్తూ నసురుల్లాబాద్ వద్ద జరిగిన లారీ బోల్తా ప్రమాదంలో వెలుగు చూసిన నిజాలే అక్రమాలకు తార్కాణం. బోధనలోని ఓ అధికార పార్టీ నాయకుడి పేరుతో, పేపర్ పై సృష్టించిన, మూసేసిన, పాడుపడ్డ నాలుగైదు రైస్ మిల్లులకు లేవి కేటాయింపులు ఎలా జరిగాయనే ప్రతిపక్షాల ఆరోపణ అక్రమాల కోణాలను సూచిస్తోంది. ఓ ప్రజా ప్రతినిధి సన్నిహితుడి సీఎంఆర్, పీడీఎస్ లీలలను రూడీ చేస్తోంది. వర్ని కేంద్రంగా బియ్యం, ధాన్యం వ్యాపారం చేసే ఓ వ్యాపారి కామారెడ్డి సీఎంఆర్ ధాన్యాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిజామాబాద్ జిల్లా వర్ని తరలించి, యదేచ్ఛగా మిల్లింగ్ చేయడం బియ్యం, ధాన్యం స్మగ్లర్ల ఆగడాలకు అద్దం పడుతుంది. అయినా అధికార యంత్రాంగం అక్రమాలపై స్పందించక పోవడం విడ్డూరమే మరి. తిలా పాపం తలా పిడికెడు అన్నట్టు సీఎంఆర్, పీడీఎస్ అక్రమాల్లో అందరి వాటా ఉండటం దయనీయమే. కేంద్ర అధికారులు మరోమారు రైస్ మిల్లులపై ఆకస్మిక దాడులు చేస్తే, విస్తుపోయే నిజాలు వెల్లడవడం నిజం. కేంద్ర,రాష్ట్ర యంత్రాంగాలు, అధికార, ప్రతిపక్షాల పెద్దలు ఈ అక్రమాలపై ఎలా ముందుకు వెళతారో వేచి చూడాల్సిందే.

## పామాయిల్ సాగుపై అవగాహన



**బాన్సువాడ నవంబర్18 ప్రభాతావార్త**

పామాయిల్ సాగిపో శుక్రవారం అవగాహన కల్పించిన తెలంగాణ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. బాన్సువాడ మండలం పోచారం గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన కల్పించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్న పోచారం శంభు రెడ్డి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్ర మోహన్, జిల్లా రైతు బంధు అధ్యక్షులు అంజిరెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉద్యానవన, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**బాన్సువాడ, నవంబర్ 18, ప్రభాతవార్త**

జిల్లా సర్వసభ్య సమావేశం నూతన జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు శుక్రవారం ఓ ప్రకటన తెలిపారు. ఎస్సీ ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కామారెడ్డి జిల్లా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 20. 11. 2022 రోజున ఉదయం 11 గంటలకు సాందీపని డిగ్రీ కళాశాలలో జిల్లా సర్వసభ్య సమావేశం కలదు కావున జిల్లాలోని రాష్ట్ర కమిటీ సభ్యులకు జిల్లా కమిటీ సభ్యులకు వివిధ మండల బాధ్యులకు ప్రైమరీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనగలరు .ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కొంగుల వెంకటి ,ప్రధాన కార్యదర్శి దానయ్య, విచ్చేయుచున్నారు అతిథులుగా మన సంఘానికి ఫౌండర్ మోతే సాయన్న, సుశీల్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదన్న, చెవ్వ లింగం, ప్రతి మండల బాధ్యులు, ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దుర్గాబాయి, మండల అధ్యక్షుడు లక్ష్య, ప్రధాన కార్యదర్శి గోపి, ఉపాద్యాయులుమురళికృష్ణ పాల్గొన్నారు.

# అర్వింద్ మైండ్ గేమ్..

■ దాడిలోనూ కులం కార్డు
■ మదర్ సెంటిమెంట్



**నిజామాబాద్, ప్రభాతవార్త**

అందివచ్చిన ఏ అవకాశాన్ని అర్వింద్ చేజార్చుకోరనేది మరోసారి నిరూపితం అయ్యింది.. నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎంపీ ధర్మపురి అర్వింద్ ఇంటిపై టిఆర్ఎస్ కార్యకర్తలు జరిపిన దాడిని సైతం ఎంపీ అర్వింద్ పొలిటికల్ అప్పర్ హ్యాండ్ కోసం వాడుకోవాలని చూస్తున్నారు. దాడి కోణాన్ని ఎవరికి నచ్చిన రీతిన వారు చూడడంలో తప్పులేదు కానీ.. కేసీఆర్ సామాజిక వర్గ కుల దురహంకారంతో పోల్చడం ద్వారా ఎంపీ అర్వింద్ తన సామాజిక వర్గం మున్నూరు కాపుల మద్దతు తీసుకునే ప్రయత్నం చేశారు.. దింట్లో భాగంగానే మున్నూరుకాపు గ్రూప్స్ ల్లో అర్వింద్ ఇంటిపై దాడిని మున్నూరు కాపులపై దాడిగా మలిచే ప్రయత్నం చేస్తున్నారు. అర్వింద్ రాజకీయ ఎత్తుగడలో ఎంచుకున్న కుల దూరహంకార వ్యాఖ్యలు సొంత పార్టీలోనే ఎమ్మెల్యే రఘునందన్ రావ్, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, పార్టీ జాతీయ నేత మురళీధర్ రావు తదితరులు ఉన్నారన్న సోయిని మరిచారు అరవింద్. ఇది సొంత పార్టీలోనూ అరవింద్ కు అక్షింతలు పడేందుకే కారణం కావచ్చు. 70 ఏళ్ల తన తల్లిని సైతం అర్వింద్ దాడి చుట్టూ అల్లుకున్న వివాదంలోకి లాగి అభాసు పాలు అయ్యారు అర్వింద్. ఇంటిపై దాడి జరిగినపుడు తన తల్లి భయపడినట్లు అర్వింద్ అంటుండగా. దాడి జరిగినప్పుడు ఇంట్లో లోపల ఉన్నానని. బయటికి వచ్చి చూసేదాక ఏమిజరిగిందనే విషయమే తనకు తెలియదని అర్వింద్ తల్లి కుండ బద్దలు కొట్టినట్లు తేల్చేశారు. దీనితో మదర్ సెంటిమెంట్ కూడా రక్తి కట్టకుండా పోయింది. ఏదేమైనా ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గేతో కవిత టచ్‌లో ఉన్నారని అర్వింద్ చేసిన ఆరోపణ.. ప్రతిగా ఇంటిపై దాడి. ఎమ్మెల్సీ కవిత అర్వింద్ ను నిజామాబాద్ లోనే చెప్పుతో కొడతాననే వార్నింగ్ తెలంగాణ రాజకీయాల్లో వేడిని పెంచాయి.. మునుగోడు ఫలితాల తరువాత రెండు అధికార పార్టీల నడుమ నడుస్తున్న ప్రచ్ఛన్న యుద్ధం శుక్రవారం నాటి పరిణామాలతో తారాస్థాయికి చేరింది.

# సిగ్నల్ పనిచేయక ఇష్టానుసారంగా..



**ఆర్మూర్, ప్రభాతవార్త:**

ఆర్మూర్ మున్సిపల్ లోని మామిడిపల్లి చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ పని చేయక పోవడం వల్ల ప్రయాణికులు ఇష్టాను సారంగా వాహనాలను నడుపుతూ ట్రాఫిక్ ఇబ్బందులుతో అంతరాయం కలుగుతున్న వాహనదారులు ఆగడం లేదు గత కొన్నిరోజులుగా సీగ్నల్ పని చేయక పోవడంతో అటు మున్సిపల్ అధికారులు కానీ ఇటు పోలీసు అధికారులు కానీ పట్టించుకోక పోవడంతో ప్రమాదాలు జరు గుతున్నయి గతంలో ప్రమాదలు జరిగిన విషయం తెలిసిందే 20 లక్షలు కార్చుచేసి సిగ్నల్‌ను మున్సిపల్ ఆద్వ ర్యంలో టెండర్ పెట్టి మున్సిపల్ నిబంధనల ప్రకారం టెండర్ ప్రక టన చేశారు టెండర్ దక్కించుకున్న గుత్తేదారు నాణ్యత లేకుండా సిగ్నల్ ఏర్పాటు చేసి ప్రభుత్వ సొ మ్మును దండుకున్నా ఇంతవరకు మున్సిపల్ అధికారులు పట్టించు కోవడం లేదు టెండర్ ప్రకారం పనులు చేయావలసి ఉన్న కాని ఎలాంటి చర్యలు తీసుకోలేదు నాణ్యత లోపంతో సిగ్నల్ చెడి పో యిన పట్టించుకున్న నాధుడు లేదు ఇప్పటికైన మరమ్మతులు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు రాకుండా చూడాలి ప్రతి రోజు ఆర్మూర్‌కు వేల వాహనాలు రాక పోకలు కొనసాగుతున్న సిగ్నల్ పని చేయక పోవడం వల్ల వాహనాలు నిలిచి పోతున్నాయి పోలీస్ అధి ,కాయులు ట్రాఫిక్ సమస్యలకు పరి ష్కారం చూపి ఒక కానిస్టేబుల్ ను మామిడి పల్లి సిగ్నల్ దగ్గర ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ పోలీస్ అధికారి ఆలోచించాల్సిన పని ఉంది ట్రాఫిక్ రూల్స్ కొరకు అక్కడ ఒక కానిస్టేబుల్ ను నిమయించి ప్రయాణికుల ఇబ్బందులు పడకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## నష్టపరిహార చెక్కుల పంపిణీ



**భిక్కనూర్, ప్రభాతవార్త :**

మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ శుక్రవారం అందజేశారు. లక్ష్మీ నగర్ తాండ, జంగంపల్లి గ్రామానికి చెందిన లంబాడి పరుశురాం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినందున మృతుడి భార్య సునీతకు 5 లక్షల నష్టపరిహార చెక్కును, భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన వీరల్ల శేఖర్ కు చెందిన పాడి గేదే విద్యుత్ ఘాతానికి గురై చనిపోయినందున అతడికి నష్టపరిహారం కింద 40 వేల రూపాయలు మంజూరు కాగా చెక్కు భాదితులకు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తుందని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జంగంపల్లి సర్పంచ్ నర్సింలు యాదవ్, ఉప సర్పంచ్ భాస్కర్, శివ లింగం, రాజంపేట విండో చైర్మన్ నల్లవెల్లి అశోక్, భిక్కనూరు విండో చైర్మన్ గంగల భూమయ్య, విద్యుత్ ఏఈ రామలక్ష్మి, సబ్ ఇంజనీర్ శివ తేజ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రి గోపాల్, బస్వాపూర్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మల్లేష్ మల్లారెడ్డి, ఉప సర్పంచ్ రామగల బిక్షపతి, తెరాస సీనియర్ నాయకులు చింతలూరుస్వామి పాల్గొన్నారు.

## పోస్టల్ బీమా పథకంపై విస్తృత ప్రచారం



**భిక్కనూర్, ప్రభాతవార్త :**

పోస్టల్ శాఖ ప్రవేశపెట్టిన బీమా పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని భిక్కనూర్ సబ్ పోస్ట్ మాస్టర్ రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు సిద్ధిరామేశ్వర నగర్ గ్రామంలో పోస్టల్ శాఖ బీమా పథకంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి, కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.399 చెల్లిస్తే 10 లక్షల బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఈ పథకాన్ని 60 సంవత్సరాలు లోపు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని వర్గాల వారికి బీమా సౌకర్యం ఉండాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టిందని, అనంతరం పోస్టల్ శాఖ డిపా జిట్ లత ోపాటు పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది సుధాకర్, సురేష్, రాజు, రామచంద్రము, సిద్ధిరాములు, తేజ, స్వామి, సునీత,రచన, బాలనరసింహులు, పాల్గొన్నారు.

## ఉత్తమ ఎన్‌సిసి కేడేట్‌గా చంద్రలేఖ



**భిక్కనూర్, ప్రభాతవార్త :**

భిక్కనూర్:మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన చంద్రలేఖ ఎన్‌సిసి ఆర్మీ విభాగంలో ఉత్తమ కేడేట్‌గా నిలిచారు. గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చంద్రలేఖ నిజామాబాద్ జిల్లా జాన్కంపేటలో ఇటీవల జరిగిన ఎన్ సీసీ శిక్షణ శిబిరంలో పాల్గొని అక్కడ ఆమె ఫైరింగ్, సాంస్కృతిక, మౌలిక విభాగాలలో ఉత్తమ ప్రతభ కనపరిచినందుకు ఆమెను ఉత్తమ కేడేట్ గా ప్రకటించి పథకాన్ని అందజేశారు. పాఠశాలకు పేరు తీసుకువచ్చిన చంద్రలేఖను పాఠశాల ప్రధానోపాధ్యాయులతో, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## ఇక ఆలూరులోనే భూముల రిజిస్ట్రేషన్



**ఆర్మూర్, ప్రభాత వార్త:**

ఆలూర్ మండలంలో తహశీల్దార్ ఎగ్జిక్యూటివ్ మ్యాజిస్ట్రేట్ కం జాయింట్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం నందు ధరణి పోర్టల్ ద్వారా వ్యవసాయ భూ ముల రిజిస్ట్రేషన్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దత్తాద్రి మాట్లాడుతూ నేటి నుండి వ్యవ సాయ భూములు రిజిస్ట్రేషన్ చెయ్యటం జరుగుతుందని. దీనికి తమ దగ్గరలో ఉన్న మీసేవ సెంటర్లో స్లాట్ బుక్ చేయించుకొని వచ్చినట్లయితే మేము వెంటనే రిజిస్ట్రేషన్ చేస్తామని భూములు కొన్న వారు అమ్మిన వారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ఆలూర్ మండల ప్రజలు ఇపుడు వ్యవసాయ భూముల రిజిస్ట్రషన్ కొరకు, వ్య వ్యవసాయేతర భూమిగా నాల కన్వర్షన్ కొరకు ఆలూరు మండల రెవెన్యూ కార్యాలయానికి రావలసి ఉంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆలూరు ఎమ్మార్వో దత్తాద్రి, ఎంపీపీ పస్కా నర్సయ్య, వైస్ ఎంపిపి. భోజకాలచిన్నారెడ్డి, మాక్లూర్ ఎంపీపీ మస్త ప్రభాకర్, సొసైటీ చైర్మన్ కళ్లెం భోజరెడ్డి, సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి,ఆపరేటర్ సుదీర్ ,వెల్మ గంగారెడ్డి,మీరా గంగారం,గుండెమ్ తేజ,వీడీసీ సభ్యులు, సిపిఎం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కోరిన కోరికలు తీర్చే కొచ్చేరి మైసమ్మ

**నస్రుల్లాబాద్ నవంబర్ 18 ప్రభాతావార్త**

కోరిన కోరికలు తీర్చే కొచ్చారు మైసమ్మ .నస్రుల్లాబాద్ మండల పరిధిలో శుక్రవారం మైలారం గ్రామ శివారులో గల కొచ్చరి మైసమ్మ దేవాలయంలో చుట్టుపక్కల గ్రామాలు ఇతర జిల్లాల నుండి వచ్చి కొచ్చరి మైసమ్మ ప్రత్యేక పూజలు పాల్గొంటారు .వచ్చిన భక్తులు మొక్కిన ముడుపులు చెల్లిస్తారు భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలు కకల్పించారు సుమారు 100 ఏళ్ల చరిత్ర గల ఆలయంలో భక్తులకు కోరికలు తీర్చే మైసమ్మ తల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఎదుట..
# క్యాట్రాల గ్రామస్తుల ఆందోళన




**భిక్కనూర్, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట మెదక్ జిల్లా రామాయంపేట మండలం క్యాట్రాల గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. ఈ మధ్య కాలంలో క్యాట్రాల గ్రామానికి చెందిన జగదీష్ దారుణ హత్యకు గురైన హత్య కేసులో అదే గ్రామానికి చెందిన సాయిలు ఒకరినే పోలీసులు అరెస్ట్ చేయడానికి నిరసిస్తూ బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆందోళనకు దిగారు. హత్యా ఒకరి చేత కాలేదని మరో నలుగురు ఉన్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్‌కు రావడంతో పోలీసులు గమనించి గేటు మూసివేశారు. బాధిత కుటుంబ సభ్యులను లోపలికి పిలిచి సీఐ తిరుపయ్యా, ఎస్సైలు ఆనంద్ గౌడ్, హైమద్ వారితో మాట్లాడి తమకు లభించిన పూర్తి ఆధారాల ప్రకారం సాయిలును అరెస్టు చేసి రిమాండ్కు పంపించినట్లు తెలిపారు. జగదీష్ ఒంటిపై ఉన్న బంగారు గొలుసు ఉంగరాలు హత్య చేసిన నిందితుల ఇంట్లో ఉన్నాయని బాధితులు వారికి తెలపడంతో వారిని కూడా అరెస్టు చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసి పోలీసులు చేతులు దులుపుకున్నారని, తమకు అనుమానం ఉన్న వ్యక్తుల పేర్లు చెబుతామని వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీఇవ్వడంతోశాంతించి వెనుదిరిగి పోయారు.

# పామాయిల్ మొక్కలతో రైతులకు అధిక లాభాలు
## సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి



**బాన్సువాడ నవంబర్18 ప్రభాతవార్త**
పామాయిల్ తోటలతో అధిక లాభాలు ఉన్నాయి అని తెలంగాణ శాసనసభ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. స్వగ్రామం బాన్సువాడ గ్రామీణ మండలం పోచారం గ్రామంలో తన అల్లుడు పరిగే వెంకట్రామిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి దంపతులు. పాల్గొన్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రమోహన్, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, పోచారం శంభురెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉద్యానశాఖ అధికారులు, రైతులు. అనంతరం రైతుల సమావేశంలో స్పీకర్ పోచారం మాట్లాడుతూ. ఆయిల్ ఫాం మొక్కలను ఒక్కసారి నాటితే 30 సంవత్సరాల వరకు దిగుబడులు వస్తుంది. ఖర్చులు పోను ఎకరాకు ఏడాదికి లక్ష నుండి లక్షా యాభై వేల రూపాయల వరకు లాభం వస్తది. పశువులు, అడవి జంతువులతో ఇబ్బంది లేదు. ఆయిల్ ఫాం యాక్ట్ ప్రకారం కంపెనీలు రైతుల నుంచి ఆయిల్ ఫామ్ గెలలను సేకరిస్తుంది. 3 నుండి 5 రోజులలో డబ్బులు రైతులు అకౌంట్ లో నేరుగా జమ అవుతాయి. ప్రభుత్వ ఉద్యోగులకి జీతం లాగా ఆయిల్ ఫామ్ రైతులకు ఏడాదిలో 6 నుంచి 7 నెలల పాటు ఆధాయం వస్తుంది. శ్రమ తక్కువ నికరంగా ఆధాయం అందుతుంది. కామారెడ్డి జిల్లాలో 65,000 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యం. రైతులకు ఏడాది వయస్సున్న మొక్కలను అందిస్తారు. రూ. 200 ల విలువైన ఆయిల్ ఫాం మొక్కను రైతులకు సబ్సిడీపై రూ.20 లకు మొక్క ఇస్తారు. మొత్తం నాలుగు సంవత్సరాలకు అన్ని రకాల సబ్సిడీలు కలిపి %=০%. 41, 000 ఆర్ధిక సహాయం అందిస్తారు. డ్రిప్ ఇరిగేష ఎస్టి ,ఎస్సి లకు 100 ఇతరులకు 90 శాతం సబ్సిడీ నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చు. కష్టపడితే రైతులకు మంచి లాభాలు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులు టిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఆర్మూర్, ప్రభాతవార్త:**
ఆర్మూర్ ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ ఆశన్నగారి జీవన్ రెడ్డి,ఆదేశాల మేరకు ఆర్మూర్ మండలం సుర్బీర్యాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిధారులైన సాయమ్మ 16000/- రమేష్ 15000/-రంజిత్ 14000/- రాజు బాయి 6500/- గ్రామ సర్పంచ్ సట్లపల్లి సవితగణేష్, ఉప సర్పంచ్ మంచిర్యాల రాము, గ్రామ పంచాయతీ పాలకవర్గం, టిఆర్ఎస్ నాయకులు అశ్విన్ రెడ్డి, చేతుల మీదుగా పంపిణి చేశారు. అలాగే మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామంలో 2022-23 సం"కు గాను గ్రామంలో చేపట్టవలసిన పనులను గుర్తించుటకు గ్రామ సభను గ్రామ కార్యదర్శి డి రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సాయన్న, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కారక్రమంలో కారోబార్ యోగేష్, విఆర్ఏ లు హారిక, వంశీ, ఆశ కార్యకర్తలు అరుణ, శోభ అంగన్వాడీటీచర్ రాధిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తోట లింబాద్రి



**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర మహా సభలు వరంగల్‌లోని కాజిపేట్ పాతియా నగర్‌లోని బాల వికాస భావంలో ఈనెల 13 నుండి 15 వరకు జరిగిన యూనియన్ ఎలక్షన్‌లో మన నిజా మాబాద్ డివిజన్‌కి చెందిన తోట లింబాద్రి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపికవ్వడం పట్ల నిజామాబాద్ డివిజన్ యూని యన్ మెంబర్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తెరాస ఆధ్వర్యంలో ఎంపీ దిష్టిబొమ్మ దహనం



**బోధన్, నవంబర్18 ప్రభాతవార్త :**
నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ గురువారం నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కవిత పై అసభ్యకరంగా వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, నిరసన తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర సమితి, జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్ పట్టణంలోని అంబెద్కర్ చౌరస్తా వద్ద ఎంపీ అరవింద్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా తెరాస కార్మిక విభాగం పట్టణ అధ్యక్షుడు రవిశంకర్ గౌడ్ మాట్లాడుతూ తెరాసను, ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి అసభ్యకరంగా మాట్లాడితే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకనైనా నిరాధార ఆరోపణలు మానుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు వుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నరేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ప్రవీణ్ జాదవ్, జాగృతి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు అల్లాడి దేవా, తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటకు ఎలాంటి ఆవంతరాలు లేకుండా సాగు నీరందిస్తాం



**బోధన్, నవంబర్18 ప్రభాతవార్త :**
యాసంగి పంట సాగుకు ఎలాంటి అవంతరాలు లేకుండా సాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే షకీల్ రైతులకు భరోసా నిచ్చారు. శుక్రవారం బోధన్ శివారు రైతులు ఎమ్మెల్యే షకీల్ ను ఆయన నివాసంలో కలసి యాసంగిలో బెల్లాల్ కాలువ నుంచి సాగునీరును అందించాలని తెలిపిన నేపథ్యంలో, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బోధన్ శివారు రైతులకు యాసంగి పంటకు సాగునీటికి ఎటువంటి అవాంతరాలు లేకుండా సాగునీటి సరఫరా చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించడం జరిగింది.

## ప్రమాదవశాత్తు కాలువలో పడి యువకుడు మృతి

**బోధన్,నవంబర్18 ప్రభాతవార్త :**
బోధన్ మండలంలోని నాగన్ పల్లి వాగులో బేగరి సంతోష్(40)అనే యువకుడు ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందినట్లు బోధన్ రూరల్ ఠాణా ఎస్ఐ లోకం సందీప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వాగులో సాగునీటి మోటార్ వద్ద సమస్య తలెత్తడంతో మృతుడు సంతోష్ మరమ్మత్తులు చేసే క్రమంలో ప్రమాదవశాత్తు వాగులో పడిపోయాడు. శుక్రవారం పోలీసులు మృతదేహాన్ని వెలికి తీశారు. పోలీసులు శవ పంచనామా నిర్వహించి, పోస్ట్ మార్టం నిమిత్తం బోధన్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు ఆడపిల్లలు. మృతుడి భార్య భూదేవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎంపీ పదవికి రాజీనామా చేసి కవితపై పోటీ చెయ్
## అరవింద్‌కు సవాల్ విసిరిన ఎమ్మెల్యే షకీల్



**బోధన్, నవంబర్18 ప్రభాతవార్త :**
తక్షణమే తన ఎంపీ పదవికి రాజీనామా చేసి కవిత పై పోటీ చేసి గెలిచి చూపెట్టాలని నిజామాబాద్ ఎంపీ అరవింద్ ను ఉద్దేశించి బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ సవాల్ విసిరారు. మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం రెండో విడతలో భాగంగా శుక్రవారం నియోజకవర్గంలోని రెంజల్ మండలంలో పర్యటించారు. మండలంలోని బోర్గం, తాడ్ బిలోలి, మౌలాలి తాండ గ్రామాలలో గడప గడపకు తిరిగి, ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తానని తెలపడం జరిగింది. ముందుగా మౌలాలి తాండ గ్రామంలోని అలీ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షకీల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ కవితపై దుర్భాషలాడుతున్న అరవింద్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కవిత పై నిరాధార ఆరోపణలు చేయడం మానుకుని బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో పాటు కలిసి బంజారా పాటతో స్టెప్పులేసి అందరిని ఉర్రూతలెక్కించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డి, రెంజల్ మండల తెరాస నాయకులు, పాల్గొన్నారు.

# ఎంపీ అరవింద్ ఇంటిపై దాడి పిరికిపంద చర్య
## బిజెపి నాయకులు మాల్యాద్రి రెడ్డి



**బాన్సువాడ, నవంబర్18, ప్రభాతవార్త**
ఎంపీ అరవింద్ ఇంటిపై ఇంటిపై దాడి చేయడం పిరికిపందన చర్యని శుక్రవారం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి మాలాద్రి రెడ్డి తీవ్రంగా ఖండించారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్‌పై ఎమ్మెల్సీ కవిత చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కవిత దిష్టిబొమ్మను పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి నాయ కులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయ కులు మాల్యాద్రి రెడ్డి మాట్లాడుతూ ఎంపీ అరవింద్‌పై అనుచితంగా వ్యాఖ్యలు చేస్తున్న కవిత ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన ఆయన అన్నారు. కవితను పార్టీ మారమని బిజెపి నాయకులు చెప్పా రని స్వయంగా తన తండ్రి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారని, అదే విషయాన్ని ఎంపీ అరవింద్ చెప్పారని దీంట్లో తప్పే ముంద న్నారు. కవిత కెసిఆర్, కేటీఆర్ ప్రోద్బలంతో హైదరా బాదులోని ఎంపీ అరవింద్ ఇంటిపై దాడి చేయడం పిరికిపంద చర్య అని, బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే తెరాస నాయకులు గ్రామాల్లో తిరగలేరని ఆయన అన్నారు. కవిత నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎన్నిసార్లు చెప్పుతో కొట్టాలని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రం వచ్చిన తర్వాత దళితున్ని తొలి ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి మాట తప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎన్నిసార్లు చెప్పుతో కొట్టాలి ఎమ్మెల్సీ కవిత చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కొత్తకొండ భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణబిజెపి నాయకులు చిదుర సాయిలు, తృప్తి ప్రసాద్ పట్టణ అధ్యక్షుడు గూడుగుట్ల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కోణాల గంగారెడ్డి, శ్రీకాంత్ ,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్, చీకటరాజు నసురులబద్ అధ్యక్షులు హనుమాన్లు, బీర్కూరు మండల అధ్యక్షులు సాయికిరణ్, కిషన్, మోర్చాజిల్లా కార్యదర్శి పోల్కం గోపాల్, కొండను గంగారం, ఓబీసీ పట్టణాధ్యక్షుడు గజ్జల మహేష్, డిమహేష్, పాశం భాస్కర్ రెడ్డి, భాస్కర్,శంకర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రాజాసింగ్, బీజేవైఎం రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్, బీజేవైఎం పట్టణ కార్యదర్శి విశాల్ జీవన్, రవి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'ఎంపీ అర్వింద్‌కు తగిన గుణపాఠం'



**నిజామాబాద్ ప్రతినిధి - ప్రభాత వార్త**
ముఖ్యమంత్రి కుటుంబం, ఎమ్మెల్సీ కవితపై చీటికిమాటికి అవాకులు చవాకులు పేలుతున్న ఎంపీ అరవింద్ కు టిఆర్ఎస్ కార్యకర్తలు తగిన గుణపాఠం నేర్పారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమీర్ అన్నారు. అర్ధరహిత ఆరోపణలు చేస్తున్న ఎంపీ అరవింద్ కు తగిన రీతిలో ఎమ్మెల్సీ కవిత జవాబు చెప్పారన్నారు. భవిష్యత్తులో మరోసారి ముఖ్యమంత్రి కుటుంబంపై ఇష్టారీతిగా మాట్లాడితే సరైన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. టిఆర్ఎస్వి తెలంగాణ జాగృతి నాయకులు సైతం ఎంపీ అరవింద్ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. నిరసనలు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతి కుమార్, టిఆర్ఎస్వి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు పులి జైపాల్, యెండల ప్రదీప్, చింత మహేష్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ఐదు లక్షల విరాళం



**బోధన్, ప్రభాతవార్త :**
బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామ అభి వృద్ధిలో భాగంగా స్వాగత తోరణానికి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ గంగాధర్ ఐదు లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా శుక్రవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ అభి వృద్ధికి తోడ్పాటును అందించినందుకు దాత గంగాధర్ కు అభి నందనలు తెలిపి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, సర్పంచ్ మంజుల సుదర్శన్, ఉప సర్పంచ్ రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వి.ఆర్ దేశాయ్, తెరాస సీనియర్ నాయకుడు గంగెల్ల ఈశ్వర్, గ్రామ పెద్దలు నాగయ్య, తెరాస నాయకులు లక్ష్మణ్ గౌడ్, గుండ్ల పోశెట్టి, కుర్మే రాజు, సాయి,పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
శబరిమలైలో అయ్యప్ప స్వామిని అర్బన్ ఎమ్మెల్యే గణేష్ దర్శించుకున్నారు. శుక్రవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల, టీఆర్ఎస్ ఎన్నారై సెల్ గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేష్ తో కలిసి శబరిమలైలోని అయ్యప్ప స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి వారిని దర్శించడం ఎన్నో జన్మల పుణ్యమని తెలిపారు.

## ఆంక్షలు లేని జీవనభృతి ఇవ్వాలి

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
బీడీ కార్మికులందరికీ ఆంక్షలు లేని జీవన భృతి అందించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. కోటగల్లి ఎన్ఆర్ భవన్లో యూనియన్ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు భూమేశ్వర్, ఐఎఫ్ఏయూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఆంక్షలు లేని జీవనభృతి బీడీ కార్మికులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఆసరా పింఛన్లు అందేలా చూస్తాం

**కామారెడ్డి, ప్రభాతవార్త:**
అర్హత గల వారికి ఆసరా పింఛన్లు అందేలా చూస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జెడ్పి చైర్పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అర్హత ఉండి పింఛన్ రాని వారి జాబితాలను తయారు చేయాలని సూచించారు.ఎమ్మెల్యేలు సురేందర్, హనుమత్ షిండే పాల్గొన్నారు.

## ఇందూరు యువత సేవలు మరువలేనివి



**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
నిజామాబాద్ నగరంలోని ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయాన్ని ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మో హన్ సంద ర్శించారు. ఈ సందర్భంగా వారు చేస్తున్న సేవ గురించి తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వం ద్వారా తగిన సహాయాన్ని పొందేలా చూస్తానని అన్నారు. వారి సేవలో తన వంతు సహాయాన్ని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 'శాంతి భద్రతలు నెలకొల్పేందుకే పోలీస్ కవాతు'



**బోధన్, నవంబర్18 ప్రభాతవార్త :**
శాంతి భద్రతలు నెలకొల్పేందుకే పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందని బోధన్ ఏసిపి కిరణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలో 99 బెటాలియన్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమాండర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ రావత్ ఆధ్వర్యంలో 99 బెటాలియన్ సిబ్బంది 55 మందితో కవాతు చేపట్టారు. ఏసీపీ కిరణ్ కుమార్ నేతృత్వంలో రూరల్, పట్టణ సిఐ లు ప్రేమ్ కుమార్, శ్రీనివాస్ రాజు ఆధ్వర్యంలో పట్టణ ఠాణా నుండి పోస్ట్ ఆఫీస్, రెంజల్ బేస్, శక్కర్ నగర్ మీదుగా పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలలో ఆత్మ స్థైర్యాన్ని మనోధైర్యాన్ని నింపడానికి డివిజన్ లోని వర్ని, రుద్రూర్, బోధన్, రెంజల్ మండలంలోని నీల గ్రామాలలో పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ సీఐ జాన్ రెడ్డి, ఎస్సైలు పీటర్, నవీన్, సందీప్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి



**బిచ్కుంద, నవంబర్ 18, ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని గోపనపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు ను లబ్ధిదారుడైనటువంటి ప్రతాప్‌కి 73800 రూపాయల చెక్కును సొసైటీ చైర్మన్ బాలజి మరియు గోపంపల్లి గ్రామ సర్పంచ్ కొట్టె శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ శివరాజ్ పటేల్, ఎంపీటీసీ సుజాత రాములు ,టిఆర్ఎస్ కార్యకర్తలు మల్లప్ప పటేల్, శీను ,సిద్దు ,వినోద్ గౌడ్ ప్రతాప్ ,ఉప సర్పంచ్ నాగప్ప ,సొసైటీ సీఈఓ శ్రవణ్ కుమార్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బిచ్కుంద, నవంబర్ 18, ప్రభాతవార్త**
బిచ్కుంద మండలంలోని గోపనపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ నాల్చారు బాలాజీ( బాలు) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్‌తో పాటు సొసైటీ డైరెక్టర్ శివరాజ్ పటేల్, గోపన పల్లి సర్పంచ్ కొట్టే శ్రీనివాస్ ,ఎంపీ టీసీ సుజాత రాములు ,టిఆర్ఎస్ కార్యకర్తలు మల్లప్ప పటేల్, శీను ,సిద్దు ,వినోద్ గౌడ్ ప్రతాప్ ,ఉప సర్పంచ్ నాగప్ప ,సొసైటీ సీఈఓ శ్రవణ్ కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



**బాన్సువాడ, నవంబర్ 18, ప్రభాతవార్త**
డబుల్ బెడ్ రూమ్ నిర్మాణ లబ్ధిదారులకు శుక్రవారం చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వర్ని మండలం వడ్డేపల్లి గ్రామంలో డబల్ బెడ్ రూం లబ్ధిదారులకు బిల్లులు పంపిణీ చేసిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి . 2 వ విడత బిల్లులు 35 మంది 2 బి హెచ్ కె లబ్ధిదారులకు 30లక్షల రూపాయల బిల్లులు పంపిణీ చేశారు. కోటయ్య క్యాంప్ శేర్పులే ఆనంద్ కు దళిత బంధు పథకంలో మంజూరైన ఇరిటిగా వాహనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే క్వింటాలుకు 2500 ధర కల్పిస్తాం



**బాన్సువాడ నవంబర్ 18 ప్రభాతవార్త**
కామేశ్వరం అధికారంలోకి రాగానే రైతులకు పండించిన కింటారని 200 చెల్లిస్తామని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం తెలిపారు. మోస్రా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత గురించి చర్చిస్తున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోత్మీర్ కర్ లక్ష్మణ్, మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని టీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలిజేయాలన్నారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వములో .యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో హరి నారాయణ, మాజీ ఎంపీటిసి కిషన్ రెడ్డి, విశ్వనాథం సెట్,యూత్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి, ఇంతియాజ్, చింటూ, రాజేశ్వర్ పాల్గొన్నారు.

## యువమోర్చా ఆధ్వర్యంలో తెరాస దిష్టిబొమ్మ దగ్ధం



**బోధన్, నవంబర్18 ప్రభాతవార్త :**
భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బోధన్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, విమర్శకు ప్రతి విమర్శ చేయడం ఒక రాజ నీతి అని గుర్తు చేశారు. ఎంపీ ధర్మపురి అరవింద్ నివాసంపై తెరాస నాయకులు, కార్యకర్తలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ భారతీయ జనతా యువ మోర్చా కన్వీనర్, రెంజల్ వైస్ ఎంపీపీ యోగేష్, బీజేవైఎం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.